# AN APPRAISAL REPORT OF THE EXPERT GROUP CONSTITUTED FOR STUDY OF THE SOCIAL IMPACT ASSESSMENT REPORT OF UDDANDARAYUNIPAEM (V)

--***--

The District Collector, Guntur, has constituted an Expert Group through the orders Rc B/251/2016 dated 22-07-2016 as required under the Section 7 of the LA R&R Act, 2013, for appraisal of Social Impact Assessment (SIA) Report and Social Impact Management Plan (SIMP). The Expert Group consists of the following namely:

1. Dr R Veeraraghavaiah, Dean of Postgraduate Studies, ANGRAU, Guntur
2. Dr A V S Swamy, Assistant Professor, Dept of Environmental Science, Acharya Nagarjuna University, Guntur
3. Dr M Trimurthi Rao, Assistant Professor, Dept of Sociology and Social Work, Acharya Nagarjuna University, Guntur
4. Dr K Somasekhar, Assistant Professor, Dept of Rural Development, Acharya Nagarjuna University, Guntur
5. Sri D Roshan Kumar, Director, Social Educational and Economic Development Society, Guntur
6. Sri Thulluri Sridhar, Independent Engineering Consultant, Hyderabad
7. Sri Vejendla Raghava Rao, S/O SriSatyanarayana, Member, Gramapanchayat, Uddandarayunipalem.
8. Smt Bathula Samrajyam, W/O Sri Subbaiah, member, Gramapanchayat, Uddandarayunipalem.

The Committee has gone through the SIA study report, the proceedings of the public hearing, the details of Socio Economic Study conducted, the EIA study reports, and notified Master Plan pertaining to the Capital city area in addition to a visit to the Village – Uddandarayunipalem to study in respect of the issues given below:

- Whether the project serves any public purpose.
- Whether the potential benefits outweigh the social costs and adverse social impacts.
- Whether the extent of land proposed to be acquired is the absolute bare minimum extent needed for the project.
- Whether there are other less displacing options available

It was observed from - the final SIA and SIMP report, Capital City Master Plan, Infrastructure Development plan including Uddandarayunipalem (v) that the Government of A.P has taken up construction of Capital City Development Project as per the notified Master Plan for the Amaravati Capital City area, which is basically an urban development Infrastructure

**Signatures of the Committee:**

1. [signature] 4/8/2016
2. [signature]
3. [signature] 04.08.16
4. K Somasekhar [signature]
5. [signature]
6. T. Sridhar [signature]
7. [signature in Telugu]
8. [signature in Telugu]

Project, mainly acquiring lands under voluntary Land Pooling Scheme covering the lands of Uddandarayunipalem (v) to an extent of Ac. 612.72 cents of which an extent of Ac.599.46 cents acquired under the LPS and remaining land extent of Ac. 13.26 cents are proposed to be acquired under LA R&R Act, 2013. During the visit made by the Expert Group (copies of the photographs are given in an annexure), the land owners of the Ac13.26 cents expressed the opinion that they are also ready for offering the land under the LPS if the Revenue Officials clears up minimal disputes in land measurements between actual extent available and in full enjoyment of the family so far and the Village revenue records. The Committee is of the opinion that these issues can be solved easily and go for the LPS in a win - win way rather than going for the LA.

**Public purpose:** As the Section 2 of the LA R&R Act, 2013, the project proposed satisfies the norm of public purpose (- any purpose, for the own use, hold and control of the appropriate Govt. including public sector under takings, for infrastructure projects is a public purpose). As is going to serve as a Capital City with all state of art infra-structure facilities, it certainly serves public purpose of entire State of Andhra Pradesh as well

**Potential benefits vis-a-vis social costs and adverse social impacts:**

It is observed that this project is aimed at constructing a green field Capital City, mainly acquiring the lands under voluntary Land Pooling Scheme as per the provisions of AP CRDA Act, 2014 and AP Capital City LPS (F&I) Rules, 2015.

Against the requirements of Ac 612.72 cents lands for construction of infrastructure development project for Uddandarayunipalem (v) /LPS Unit area within Amaravati Capital City Development Project, Ac. 599.46 cents have been acquired under voluntary Land Pooling Scheme and the balance of Ac. 13.26 cents are proposed for acquisition under LA R&R Act, 2013. The locations of the proposed land under acquisition are very tiny pieces (mostly in cents only) of much scattered and would be compact block when added to lands acquired under Land Pooling Scheme.

The main potential benefit identified is the construction of Capital City Development Project. The benefits contemplated are the construction of arterial roads connecting the village with educational institutions / health institutions / Govt. Complexes and access to marketing and other livelihood requirements to the residents.

**Cost benefit analysis:**

The project cost is estimated at Rs 263.05 crores. In view of the Govt. providing tier-1 infra-City level Infra to Uddandarayunipalem, in addition to tier-II infra – Uddandarayunipalem LPS Level

**Signatures of the Committee:**

1. 4/8/2016
2.
3. 04.08.16
4.
5.
6.
7.
8.

for providing basic amenities and facilities, the project cost is on the higher side, when compared to social costs and social impacts. Further, Govt is investing in implementing development of infrastructure in the village to ensure health and sanitation levels at par with Capital city project area.

**Minimum extent needed & alternatives:**

The Capital City area is notified by Government and as per the Master Plan requirements all the lands proposed for land acquisition are needed for construction of Capital City Development Project. To have a compact block for taking up the infrastructure development project, there is no choice for exclusion of certain small pockets of land or working out for alternative lands for them for the project area notified by the Govt., for the purpose of construction of Capital City and to implement the Master Plan conceived. Further, the land area proposed for acquisition in the Village under the LA R&R Act, 2013 is only Ac.13.26 cents (2% of the total area proposed in the Village) as against Ac.599.46 cents (98% of the total area proposed in the Village) acquired under the LPS.

**Displacement & Relief:**

As the Village site and habitation has been demarcated and other lands required for village development have been included in residential planning zone (R1) as per notified Master Plan, the displacement of Village habitat is very less. During the visit made by the Expert Group (copies of the photographs are given in an annexure), the land owners of the Ac13.26 cents (proposed for acquisition under LA R&R Act, 2013) expressed the opinion that they are also ready for offering the land under the LPS if the Revenue Officials clears up minimal disputes in land measurements between actual extent available and in full enjoyment of the family so far and the Village revenue records in addition to sorting out of clear demarcation of village site/habitation. Such an assurance also has been given by the Competent Authority in Public Hearing held on 20-06-2016. The Committee is of the opinion that these issues can be solved easily and go for the LPS in a win - win way rather than going for the LA.

All the land owners, however, are emotionally attached to these lands over generations and meeting all their livelihoods from these lands only. The PAFs are feeling lose of present livelihood and shattering of their dreams for prosperity in future.

**Evaluation of SIA / SIMP Report:**

The acquisition of land is an issue which has both efficiency and equity dimensions. However prosperity the project brings in future, the present impact on human settlements in the area is quite difficult to quantify. Therefore, there is an immense need to address the human costs and

**Signatures of the Committee:**

1. 4/8/2016
2.
3. 04.08.16
4.
5.
6.
7.
8.

the measures to be taken should create trust and hope preferably with immediate monitory gains to create confidence in the functioning of the system. Concrete plan to avoid impoverishment risks and restore / upgrade the incomes and livelihood of the affected families shall be made in place immediately. Food security measures shall be taken for the loss of agriculture productivity in the area. The literacy rate in the Village Uddandarayunipalem is quite less (60.04%) compared to that of the State average of 73% showing their dependency on non-skilled village wage earning activities, primarily on the Agriculture. Therefore there is a need to create employment to earn their bread but with immediate payment of unemployment gratuity especially based on individual's minimum needs rather than based on a family because all the members in any landless family in a Village are mostly daily wage-earners.

**Ameliorative Measures Recommended:**

1) The agricultural livelihoods are to be converted into non-agricultural livelihoods and urban agricultural livelihoods, which calls for immediate measures for up gradation of skills.
2) Provision of ample access to credit with no or minimum interest to encourage self employment
3) Easy and affordable access to Healthcare and Education
4) Creation of variety of livelihood opportunities for the people affected and gearing them up of their skills accordingly.
5) New technologies like Urban intensive and Terrace production of vegetables growth can be promoted.
6) Timely and regular disbursement of monthly compensation for unemployment that needs to be based on persons not based on family for all the affected landless people and daily wage-earners hitherto in the project area. The minimum wage used to be Rs.100/- and maximum used to be Rs.500/- depending on the nature of work and season and the average wage per day is calculated as Rs.300/- and thus the minimum earning of a land less labour per month used to be Rs.9,000/- per head as it used to be a land with agricultural activity in the Village throughout the year, whereas the Government's plan of paying only Rs.2,500/- per family as compensation amounts just 27.8% of an individual's average earnings and it needs to be calculated by multiplying with number of individuals working in the family. Therefore, every member in the family should get at least Rs 2500/- per month. Further, these affected families may be considered for more entitlements under the regular Public Distribution System.
7) The persons doing farming on lease need to be compensated by paying Rs.9000/- per person per month.
8) Running homes for aged people, who are neglected by their families due to the impact of the project.
9) Livelihood opportunities may be provided for the project affected families who losses livelihood by way of land acquisition or payment of annuity as per the provisions of LA R&R Act, 2013.

**Signatures of the Committee:**

1. 4/8/2016
2.
3. 04.08.16
4.
5.
6.
7.
8.

10) As the soils in the area are largely deep black cotton type, the bearing ability and foundation designs got to be studied scientifically with state of art technology and expertize before going for construction of any public structure in the project area.
11) A proper grievance-redress mechanism shall be kept in place.
12) Inculcating confidence and trust in the process of acquisition among the families affected through peer or expert counselling.
13) Proper and humane arrival at payment of compensation and timely disbursement of all such benefits as contemplated under the LA R&R Act, 2013.
14) Handholding of the project affected families (PAFs) to ensure project benefits are accrued and quality of life improved.

Finally, the Committee feels that the land proposed for acquisition may be acquired under the LA R&R Act, 2013, if the minor issues raised by the land owners couldn't be cleared up to offer their land under the LPS, duly taking into consideration of the measures recommended to safeguard livelihoods of the people affected, who would eventually turn to future beneficiaries of the project. It is also of the opinion that the Capital City Development is a historic opportunity that provides long term multiplying benefits to current as well as future residents / population.

**Signatures of the Committee:**

1. 4/8/2016
2.
3. 04.08.16
4. K Sanasekhar
5.
6. T. [illegible]
7.
8.

# సామాజిక ప్రభావ అంచనా నివేదిక అధ్యయనం కోసం నియమించిన నిపుణుల బృందం నివేదిక ఉద్దండరాయునిపాలెం గ్రామము

భూసేకరణ, పునరావాస మరియు పునర్నిర్మాణ చట్టం 2013 విభాగం 7 మేరకు సామాజిక అంచనా నివేదిక మరియు సామాజిక ప్రభావ యాజమాన్య ప్రణాళిక (నమూనా) లపై అధ్యయనం / సమీక్ష మదింపు కోసం నిపుణుల బృందాన్ని గుంటూరు జిల్లా కలెక్టర్ వారి ఆర్ సి నెం బి/215/2016 తేది 22.07.2016 ద్వారా నియమించడం జరిగింది. ఈ నిపుణుల బృందం ఈ క్రింది సభ్యులతో ఏర్పాటయింది.

1) డా. ఆర్. వీరరాఘవయ్య, డీన్ ఆఫ్ ప్రోస్టు గ్రాడ్యుయేట్ స్టడీస్, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు.
2) డా. ఎ . వి .ఎస్. స్వామి, సహాయ ఆచార్యులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.
3) డా. ఎం. తిరుపతి రావు, సహాయ ఆచార్యులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.
4) డా. సోమశేఖర్, సహాయ ఆచార్యులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.
5) శ్రీ డి.రోషన్ కుమార్, సంచాలకులు, సామాజిక విద్య మరియు ఆర్థిక అభివృద్ధి సంస్థ(సీడ్స్), గుంటూరు.
6) శ్రీ టి. శ్రీ సుధాకర్, ఇండిపెండెంట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్, గుంటూరు.
7) శ్రీ వేజండ్ల రాఘవరావు, శ్రీ సత్యనారాయణ గారి కుమారుడు, సభ్యులు, గ్రామపంచాయితీ, ఉద్దండరాయునిపాలెం.
8) శ్రీమతి బత్తుల సామ్రాజ్యం, శ్రీ సుబ్బయ్య గారి భార్య, సభ్యులు, గ్రామపంచాయితీ, ఉద్దండరాయునిపాలెం.

ఈ కమిటీ సామాజిక ప్రభావ అంచనా అధ్యయన నివేదికను, ప్రజాభిప్రాయ సేకరణ అంశాలను, సామాజిక ఆర్థిక అధ్యయన వివరాలను, ఆర్థిక ప్రభావ అంచనా అధ్యయన నివేదికలను, మరియు రాజధాని నగర ప్రాంతానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ (బృహత్తర ప్రణాళిక)ను కూలంకషంగా పరిశీలించడంతోపాటు ఈ క్రింద పేర్కొన్న అంశాలను అధ్యయనం చేయడానికి ఉద్దండరాయునిపాలెం గ్రామంలో పర్యటించడం జరిగింది.

- ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రజా ప్రయోజనం ఉందా...?
- ఈ ప్రాజెక్టు ముఖ్య ప్రయోజనాలు సామాజిక వ్యయం, సామాజిక ప్రతికూల ప్రభావాలను అధిగమించే విధంగా ఉంటుందా?
- భూసేకరణ కోసం ప్రతిపాదించిన భూమి విస్తీర్ణం ప్రాజెక్టుకు అవసరమైన కనీస అత్యంత తక్కువ విస్తీర్ణమా? కాదా ?
- తక్కువగా స్థానభ్రంశం కలిగించే ఇతర ప్రత్యామ్నాయాలు ఏవైనా అందుబాటులో ఉన్నాయా?

తుది సామాజిక ప్రభావ అంచనా నివేదిక, సామాజిక ప్రభావ యాజమాన్య ప్రణాళిక నివేదిక, మరియు నేలపాడు గ్రామంతో కూడిన రాజధాని నగర ప్రాంత బృహత్ ప్రణాళిక, మౌలిక అవసరాల అభివృద్ధి ప్రణాళిక ద్వారా అవగతమైన అంశం ఏమిటంటే ...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టును అమరావతి రాజధాని నగర ప్రాంత బృహత్ ప్రణాళికకు అనుగుణంగా చేపడుతుంది. ఇది ప్రధానంగా పట్టణాభివృద్ధి మౌలిక వసతుల ప్రాజెక్టు. దీనిలో భాగంగా స్వచ్ఛంద భూసమీకరణ పథకం ద్వారా భూసేకరణ చేయడం ప్రధాన ఉద్దేశం. ఉద్దండరాయునిపాలెం గ్రామ పరధిలో మొత్తం 612.72 ఎకరాలకు గాను 599.46 ఎకరాలు భూసమీకరణ ద్వారా సేకరించగా మిగిలిన 13.26 ఎకరాల భూమిని భూసేకరణ- పునరావాసము మరియు పునర్నిర్మాణ చట్టం 2013 కు లోబడి సేకరణ చేయవలసి ఉన్నది. నిపుణుల బృందం పర్యటన సందర్భముగా (సదరు ఫొటోగ్రాఫ్ కాపీలను అనుబంధముగా ఉంచడంమైనది) సదరు 13.26 ఎకరాల భూ యజమానులు, తమ భూములకు సంబంధించి తమ కుటుంబ పూర్తి అనుభవములో యుండి మరియు అందుబాటులో ఉన్న వాస్తవాలు విస్తీర్ణములకు మరియు గ్రామ రెవెన్యూ రికార్డులకు మధ్య యున్న చిన్న చిన్న వివాదాలను/తేడాలను పరిష్కరించిన ఎడల తాము కూడా తమ భూములను భూ సమీకరణ పథకము క్రింద ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్న అభిప్రాయం వ్యక్తం చేసారు. భూసేకరణ చేయడానికంటే కూడా ఈ చిన్న చిన్న అంశాలను పరిచ్కరించవచ్చునని మరియు అందరికి ఆమోద యోగ్యం అయ్యేలా భూ సమీకరణ పథకము క్రింద ఈ భూములను తిసుకోనవచ్చునని ఈ కమిటి అభిప్రాయ పడుచున్నది.

**ప్రజాప్రయోజనం** :- ప్రతిపాదిత ప్రాజెక్టు భూసేకరణ, పునరావాసం & పునర్నిర్మాణ చట్టం 2013 విభాగం 2 లోని ప్రజా ప్రయోజనార్ధం ప్రకారం సూచించిన అంశాలకు అనుగుణంగా ఉంది.

( ప్రభుత్వము మరియు ప్రభుత్వ రంగ సంస్థలు తమ అధికారానికి లోబడి కలిగియుండె ఏదైనా తమ స్వంత ప్రయోజనం కోసం, మౌలిక వసతుల కల్పించడం కోసం ఉద్దేశించినదే ప్రజా ప్రయోజనం). ఇది సకల మౌలిక వసతులతో కూడిన రాజధాని నగరానికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ అంతటికీ లబ్ది చేకూర్చుతుంది.

**(సంభవించే / సమకూరే ) ప్రయోజనాలు : - సామాజిక వ్యయం మరియు సామాజిక ప్రతికూల ప్రభావాలు : -**

ప్రదానంగా ఎపిసిఆర్ డిఎ 2014 మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత భూసమీకరణ పధకం(ఎఫ్ & ఐ) నియమాలు 2015 లను అనుసరించి స్వచ్ఛంద భూసమీకరణ ద్వారా భూములను సేకరించి, హరిత రాజధాని నగరాన్ని నిర్మించడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం.

అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టులో అంతర్భాగమైన మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అవసరమైన (ఉద్దండరాయునిపాలెం గ్రామము / భూసమీకరణ పధకం ప్రాంతం నందలి) మొత్తం 612.72 ఎకరాల విస్తీర్ణం అవసరం. 599.46 ఎకరాల భూమి భూసమీకరణ పధకం ద్వారా సమీకరించడం జరిగింది. మిగిలిన 13.26 ఎకరాల భూమిని భూసేకరణ- పునరావాసము మరియు పునర్నిర్మాణ చట్టం 2013 క్రింద సేకరించుటకు ప్రతిపాదించబడినది. భూసేకరణకు ప్రతిపాదించిన భూములు అక్కడక్కడ చెదిరినట్లు వున్నాయి. కాని భూసమీకరణ పధకము క్రింద సేకరించిన భూములతో వాటిని కలిపితే కాంపాక్ట్ బ్లాకుగా ఉంటాయి.

రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్ నిర్మాణం విస్తృత ప్రయోజనకరమైనదిగా గుర్తించడమైంది. విద్యాలయాలు, వైద్యాలయాలు, ప్రభుత్వ భవంతులను గ్రామంతో అనుసంధానించే రహదారుల నిర్మాణం, మార్కెటింగ్ సదుపాయాల కల్పన, నివాసితులకు జీవనాధార అవసరాలు తీర్చడం వంటి ప్రయోజనాలు చేకూరుతాయి.

**వ్యయ ప్రయోజన విశ్లేషణ** : - ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ. 263.05 కోట్లు. టైర్ – Iలో భాగంగా సిటి లెవల్ మౌలిక వసతులతోపాటు టైర్ – IIలో భాగంగా ఉద్దండరాయునిపాలెం ప్రత్యేకంగా కలిగే మౌలిక వసతులు, ప్రాథమిక సౌకర్యాల కల్పనకు అయ్యే వ్యయం... సామాజిక వ్యయం మరియు సామాజిక ప్రభావంతో పోల్చినప్పుడు అధికంగా ఉంటుంది. రాజధాని నగర ప్రాజెక్ట్ ప్రాంతంతో సమానంగా ఆరోగ్య మరియు

పారిశుధ్య స్థాయిలను పెంపొందించుటకు గాను మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన వ్యయం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నది.

**<u>కనీస అవసర విస్తీర్ణం మరియు ప్రత్యామ్నాయాలు :</u>**

రాజధాని నగర ప్రాంతం ప్రభుత్వంచే నోటిఫై చేయబడినది. మరియు బృహత్తర ప్రణాళిక అవసరాల మేరకు భూసేకరణకు ప్రతిపాదించిన భూమిలన్నియు రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కావలసియున్నవి. మౌలిక వసతుల అభివృద్ధి కోసం ఒక కాంపాక్ట్ బ్లాక్ కలిగివుండుటవలన, రాజధాని నగర నిర్మాణానికి ప్రభుత్వంచే నోటిఫై చేయబడిన ప్రాజెక్ట్ ప్రాంతానికి బృహత్తర ప్రణాళిక అమలుకు, సదరు చిన్న చిన్న భూములను తీసివేయుట గానీ లేదా ప్రత్యామ్నాయ భూములను అన్వేషించుటకు గాని వేరే అవకాశమే లేదు. భూసమీకరణ పథకంతో సేకరించిన భూమి 599.46 ఎకరాలు (గ్రామంలోని మొత్తం ప్రతిపాదిత ప్రాంతంలో 98 %) ఉండగా, భూసేకరణ- పునరావాస మరియు పునర్నిర్మాణ చట్టం 2013 క్రింద సేకరించుటకు ప్రతిపాదిత భూమి కేవలం 13.26 ఎకరాలు (గ్రామంలో మొత్తం ప్రతిపాదిత ప్రాంతంలో 2%) మాత్రమే ఉన్నది.

**<u>నిర్వాసిత/స్థానభ్రంశం (displacement ) & ఉపశమనం</u>:**

గ్రామ కంఠం మరియు నివాసప్రాంతం హద్దులను నిర్ణయించుట వలన మరియు నోటిఫైడ్ బృహత్తర ప్రణాళిక మేరకు గ్రామ అభివృద్ధి కొరకు అవసరమైన ఇతర భూములను నివాస ప్రణాళిక జోన్ (R-1) నందు చేర్చుట వలన స్థానభ్రంశం చెందే గ్రామ నివాస స్థలం చాల తక్కువ. నిపుణుల బృందం పర్యటన సందర్భముగా (సదరు ఫొటోగ్రాఫ్ కాపీలను అనుబందముగా ఉంచడంమైనది) సదరు 13.26 ఎకరాల (భూ సేకరణ పునరావాసం & పునర్నిర్మాణ చట్టం 2013 క్రింద సేకరించుటకు ప్రతిపాదించినబడినవి) భూ యజమానులు, తమ భూములకు సంబంధించి తమ కుటుంబ పూర్తి అనుభవములో యుండి మరియు అందుబాటులో ఉన్న వాస్తవ విస్తీర్ణములకు మరియు గ్రామ రెవెన్యూ రికార్డులకు మధ్య యున్న చిన్న చిన్న వివాదాలను/తేడాలను మరియు గ్రామ కంఠం/నివాసప్రాంతములకు సరియైన రితిలో హద్దులను నిర్ణయించే అంశాలను పరిష్కరించిన ఎడల తాము కూడా తమ భూములను భూ సమీకరణ పథకము క్రింద ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామనే అభిప్రాయం వ్యక్తం చేసారు. తదనను గుణముగా అధికృత అధికారి గారు తేది 20.06.2016 న నిర్వహించిన ప్రజాభిప్రా సేకరణ నందు హామీ ఇచ్చియున్నారు భూసేకరణ చేయడానికంటే కూడా ఈ చిన్న చిన్న అంశాలను పరిచ్కరించవచ్చునని మరియు అందరికి ఆమోద

యోగ్యం అయ్యేలా భూ సమీకరణ పథకము క్రింద ఈ భూములను తిసుకోవచ్చునని ఈ కమిటి అభిప్రాయ పడుతున్నది.

అయినప్పటికీ ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాల జీవనోపాధికి ఆ భూములు మాత్రమే ఏకైక వనరులుగా ఉండటం మరియు తరతరాలుగా సదరు భూములతో మానసిక అనుబంధం కలిగియున్నారు. ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాల వారు వారి ప్రస్తుత జీవనోపాధి కోల్పోయినట్లుగా, భవిష్యత్తులో వారి శ్రేయస్సు, సంపదల కలలు భగ్నమైనట్లుగా భావిస్తున్నారు.

<u>సామాజిక ప్రభావ అంచనా/సామాజిక ప్రభావ యాజమాన్య ప్రణాళిక నివేదిక మదింపు.</u>

భూ సేకరణ అంశం ఉత్పాదకత మరియు న్యాయము అనే ద్రుక్కోణములను కలిగివున్నది. అయితే భవిష్యత్తులో ప్రాజెక్ట్ వల్ల వచ్చే సంపదను, సదరు ప్రాంతంలోని మానవ జీవన వ్యవహారాలపై పడే ప్రభావాన్నిగుణాత్మకంగా లెక్కించడం క్లిష్టమైన విషయం. కావున భూములు కోల్పోయే వారికి వ్యవస్థపై విశ్వాసం, నమ్మకం కలిగించే విధంగా తగిన నగదు పరిహారం చెల్లించే సత్వర చర్యలు తీసుకోవలసి ఉంది.

ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాలు దారిద్ర్య స్థాయి క్రిందికి పోయే ప్రమాదాన్ని నివారించడానికి, వారి ఆదాయాలను మరియు జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి కచ్చితమైన ప్రణాళికను వెంటనే అమలు చేయాలి. ఈ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పాదకతను కోల్పోవుటవలన ఆహార భద్రత చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర సగటు (73%)తో పోల్చినపుడు ఉద్దండరాయునిపాలెం గ్రామ అక్షరాస్యత 60.04 శాతం చాలా తక్కువగా ఉండటం చూస్తే... వారు ప్రాధమికంగా వ్యవసాయంపై, అసంఘటిత రోజు వారి వేతన కార్యకలాపాలపై ఆధారపడటాన్ని సూచిస్తుంది. కావున వారికి జీవన భ్రుతి కోసం వెంటనే ఉపాధి కల్పించవలసిన అవసరం ఉన్నది. అలాగే ముఖ్యంగా కుటుంబంగా కాకుండా వ్యక్తుల కనీస అవసరాలను ప్రామాణికంగా తీసుకొని వారికీ వెంటనే నిరుద్యోగ భ్రుతిని తక్షణం అందించాలి. ఎందుకనగా గ్రామంలోని భూమిలేని కుటుంబంలోని అందరు సభ్యులు దాదాపుగా రోజు వారి కూలీలే.

సూచించిన ఉపశమన చర్యలు.

1. వ్యవసాయమే జీవనోపాధిగా కల్గినవారు వ్యవసాయేతర జీవనోపాధిపై ఆధారపడేవారుగా, మరియు నగర జీవనోపాధి కల్గిన వారుగా మార్పు చెందుతున్న కారణంగా తదనుగుణంగా వారి నైపుణ్యాల అభివృద్ధికై సత్వర చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఉన్నది.

2. స్వయం ఉపాధిని ప్రోత్సహించుటకై శూన్య లేదా కనిష్ఠ వడ్డీతో కూడిన రుణాన్ని విస్తారంగా అందించుట.
3. సులభతరంగా మరియు అందుబాటులో ఉండే వైద్య సదుపాయం మరియు విద్య.
4. ప్రభావిత వ్యక్తులకు వివిధ రకాల జీవనోపాధి అవకాశాలు కల్పించుట మరియు తదనుగుణంగా వారి నైపుణ్యాలను పెంపొందించుట.
5. నగరంలోని తక్కువ విస్తీర్ణంలో మరియు భవనాల పైభాగంలో కూరగాయల పెంపకం వంటి నూతన సాంకేతికతలను వృద్ధిపరుచుట.
6. ప్రాజెక్ట్ ప్రాంతంలోని రోజు వారి కూలీలు మరియు ప్రాజెక్ట్ ప్రభావిత వ్యక్తులందరికి, కుటుంబం ప్రామాణికంగా కాకుండా వ్యక్తులను ప్రామాణికంగా తీసుకొని నెలనెలా క్రమం తప్పకుండా సకాలంలో నిరుద్యోగ పరిహారం పంపిణి చేయాలి. పని స్వభావం మరియు కాలమును బట్టి కనీస వేతనం రూ. 100 నుంచి గరిష్ఠంగా వేతనం రూ. 500 దాకా ఉన్నది. మరియు సగటు రోజువారీ వేతనం రూ. 300గా గణించడం జరిగింది. మరియు గ్రామంలోని భూమిలో సంవత్సరం పొడువునా వ్యవసాయ పనులు చేపడుతున్నందువలన ఒక భూమిలేని కూలీ నెలవారీ కనీస ఆదాయం రూ. 9000 లు గా ఉంటున్నది. కానీ ప్రభుత్వం వారు ఒక కుటుంబానికి పరిహారం మొత్తంగా ఇవ్వజూపే రూ. 2500/- లు మొత్తం ఒక వ్యక్తి సగటు ఆదాయంలో కేవలం 27.8% గా మాత్రమే యున్నది. మరియు కుటుంబ ఆదాయం, కుటుంబంలోని మొత్తం పనిచేసే వ్యక్తుల ఆదాయం కలిపి గణించవలసివున్నది. కావున కుటుంబంలోని ప్రతి సభ్యుడు నెలకు కనీస రూ. 2500/- లు పొందవలయును. ఇంకా ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాలు ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా మరిన్ని అర్హత గల ప్రయోజనములు పొందుటకు పరిగణనలోనికి తీసుకోవాలి.
7. కౌలు / లీజుకు భూములు తీసుకొని వ్యవసాయం చేసే కుటుంబాలకు ప్రతి నెల ఒక వ్యక్తికి రూ 9000 చొప్పున పరిహారం చెల్లించాలి.
8. ప్రాజెక్ట్ ప్రభావం వలన, వారి కుటుంబంలో అశ్రద్ధకు గురైన వృద్ధులకై వృద్ధాశ్రమాలను నిర్వహించుట/నడుపుట.
9. భూసేకరణ వలన జీవనోపాధి కోల్పోయిన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాల వారికి భూసేకరణ - పునరావాసం మరియు పునర్నిర్మాణ చట్టం 2013 మేరకు జీవనోపాధి అవకాశాలు కల్పించుట లేదా వార్షిక కౌలును చెల్లించుట.

10. ఈ ప్రాంతంలోని నేల ఎక్కువగా లోతైన నల్ల రేగడి నేల కావడం వలన, ప్రాజెక్ట్ ప్రాంతంలో ఏదైనా ప్రజా ప్రయోజన కట్టడాలను నిర్మించే ముందు సదరు నేలలు తట్టుకోగల సామర్ధ్యం మరియు ఫౌండేషన్ ఆకృతులను (State of art) నూతన నిర్మాణ సాంకేతిక పరిజ్ఞానం మరియు నైపుణ్యములతో కూడిన శాస్త్రీయపరమైన అధ్యయనం చేయవలసివున్నది.
11. తగిన/యోగ్యమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలెను.
12. భూసేకరణ క్రమంలో పెద్దమనుషుల మరియు నిపుణులచే కౌన్సిలింగ్ ద్వారా ప్రభావిత కుటుంబాలలో విశ్వాసము మరియు నమ్మకం నెలకొల్పుట.
13. భూసేకరణ పునరావాసం మరియు పునర్నిర్మాణ చట్టం 2013 నందు పొందుపరుచబడిన విధముగా, యోగ్యమైన మరియు మానవీయ కోణంతో కూడిన పరిహారం చెల్లించుట మరియు అన్ని రకాల ప్రయోజనాలను సకాలంలో పంపిణి చేయుట.
14. ప్రాజెక్ట్ ప్రయోజన ఫలాలు ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాలకు తప్పక అందేలా మరియు జీవన ప్రమాణాలు పెంపొందేలా చేయూతనివ్వటం

చివరగా, ప్రభావిత వ్యక్తుల జీవనోపాధి పరిరక్షించుటకు సూచించిన ఉపశమన చర్యలను పరిగణ నలోనికి తీసుకుంటూ, వీరే తుదకు ప్రాజెక్ట్ భవిష్యత్తు లబ్దిదారులవుతారని ఆశిస్తూ, భూసేకరణకు ప్రతిపాదించిన భూములను భూసేకరణ, పునరావాస పునర్నిర్మాణ చట్టం 2013 క్రింద సేకరించవచ్చునని కమిటీ భావిస్తున్నది. అలాగే రాజధాని నగర అభివృద్ధి ఒక చారిత్రక తరుణమని, ప్రస్తుత మరియు భవిష్యత్తు నివాసితులకు/ప్రజానీకానికి రాబోవు కాలంలో గుణాత్మక ప్రయోజనాలను అందిస్తుందని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేయుచున్నది.

**కమిటీ సభ్యుల సంతకాలు:**

1. సం/- డా. ఆర్. వీరరాఘవయ్య
2. సం/- డా. ఎ . వి .ఎస్. స్వామి
3. సం/- డా. ఎం. తిరుపతి రావు
4. సం/- డా. సోమశేఖర్
5. సం/- డి.రోషన్ కుమార్
6. సం/- టి. శ్రీ సుధాకర్
7. సం/- వేజండ్ల రాఘవరావు
8. సం/- బత్తుల సామ్రాజ్యం